

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

బుధవారం

04 జూన్ 2025 పేజీలు : 08


# ఆరోగ్యమే.. మహాభాగ్యం



మైపాడు బీచ్‌లో యోగాంధ్ర గ్రాండ్ సక్సెస్



- సంపూర్ణ ఆరోగ్యం యోగాతోనే సాధ్యం
- యోగాంధ్ర ద్వారా నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సంకల్పం సాకారం చేద్దాం
- ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరు యోగ భాగం చేసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ వద్ద ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆమె ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్‌తో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో 2 వేల మందికి పైగా పాల్గొన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మైపాడు సముద్ర తీరంలో నిర్వహించిన ఈ మెగా ఈవెంట్‌లో ఆయుష్, యోగా మిత్ర మండలికి చెందిన యోగా గురువులు వేలాదిగా విచ్చేసి సామూహిక యోగా కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగాసనాలు వేయించారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ.. ఆరోగ్యకర జీవన విధానం యోగతోనే

మిగతా 02లో









## దివ్యాంగులకు అండగా.. మదినిండా పండుగ

- హాజరు కానున్న ఎంపీ వేమిరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

- 4న రూరల్ నియోజకవర్గ ఎలక్ట్రిల్ ట్రై సైకిళ్ల పంపిణీ, కూటమి నాయకుల ఆత్మీయ సమావేశం
- వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాట్లు పూర్తి
- వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు దాదాపు 850 ట్రై సైకిళ్ల అందజేత

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

దివ్యాంగులకు అండగా నిలుస్తూ.. వారి మదిలో సంతోషం నింపుతూ ఒక ఉన్నతాశయంతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చేరుకుంది. ఈ నెల 4న బుధవారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించనుండగా.. వీపీఆర్

02



## మంత్రి ఆనంతో వేమిరెడ్డి భేటీ

### నవాబుపేట మల్లేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణంపై సుదీర్ఘ చర్చ



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి మంగళవారం మంత్రి నివాసంలో భేటీ అయ్యారు. నెల్లూరు నగర పరిధిలోని నవాబుపేటలోనీ పురాతన ఆలయం మల్లేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణంపై సుదీర్ఘంగా చర్చించారు. అందుకు సంబంధించి ప్లాన్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం నవాబుపేటకు చేరుకుని ఆలయ పరిసరాలను పరిశీలించి పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు, ఎస్టిమేషన్లను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నేతలు, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వెన్నుపోటు.. గొడ్డలి వేటు.. పేటెంట్ రైట్ జగన్మోహన్ రెడ్డిదే

### ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** వెన్నుపోటు, గొడ్డలి వేటు, పేటెంట్ రైట్ జగన్మోహన్ రెడ్డిదేనని ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మంగళవారం ఆయన ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అజీజ్ మాట్లాడుతూ.. ఆయన పొడిచిన వెన్నుపోట్లు చెప్తూ పోతే ఎన్నో ఉన్నాయని, ఎత్తుకుని పెంచిన బాబాయిని కిరాతకంగా చంపిన వారిని కాపాడుతూ.. రక్త సంబంధానికి, ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి కుటుంబ వ్యవస్థకు వెన్నుపోటు పొడిచారన్నారు. ఐదేళ్ల పాలనలో 85 శాతం హామీలకు ఎగనామం పెట్టి ప్రజలకు, విషపూరిత మద్యం పోసి పేదల ఆరోగ్యానికి, మెగా డిఎస్సి హామీపై మాట తప్పి యువతకు వెన్నుపోటు పొడిచారన్నారు. అన్నా క్యాంటీన్లను రద్దు చేసి పేదలను కార్మికులను, బీసీ ఎస్సీ, ఎస్టీ మైనార్టీ సబ్ ప్లాన్స్ నిధులను లక్షల కోట్లు దారి మళ్లించి సామాజిక న్యాయానికి వెన్నుపోటు పొడిచారన్నారు. అదేవిధంగా కూటమి పాలనలో తొలి ఏడాదిలోనే 70 శాతం హామీలు అమలు చేశామని, మొదటి నెలలోనే 4 వేలు పెన్షన్ పెంచామని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని, దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని, వీటి ద్వారా 37 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టామని ఇప్పటికే 1200 కోట్లు ఖర్చుపెట్టి 20 వేల కిలోమీటర్లు రోడ్లు బాగు చేశామని నిరంతర ప్రక్రియలా దెబ్బతిన్న రోడ్లను బాగు చేస్తామని, గత ప్రభుత్వంలా గాలికి వదిలేయమని తెలిపారు. 203 అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, చెత్త పన్ను రద్దు చేసి ప్రజలపై ఉన్న అధిక భారాన్ని తగ్గించామని 1600 కోట్ల రూపాయలు రైతుబకాయలు చెల్లించామని తెలిపారు. గ్రామ పంచాయతీలకు 990 కోట్లు కేటాయించి 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. నాయి బ్రాహ్మణుల వేతనాలు 25 వేలకు పెంచి చేనేతలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. గీత కార్మికులకు 10% మద్యం షాపులు కేటాయించామని స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, సంక్షేమం అభివృద్ధి సమపాలనలో చేస్తున్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అసలైన వెన్నుపోటుదారుడు జగన్మోహన్ రెడ్డి వెన్నుపోటు ధర్నాలు చేయడం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.



# ప్రజల తమ అభిప్రాయాలను తెలియజేయాలి



### ఇన్‌ఛార్జ్ కలెక్టర్ కార్తీక్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర జనాభా నిర్వహణ విధానం పై ప్రజాభిప్రాయం సేకరిస్తున్నందున, ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కె. కార్తీక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర జనాభా నిర్వహణ విధానాన్ని అభివృద్ధి చేస్తూ చురుకైన చర్యలను ప్రారంభించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ జనాభా నిర్వహణ పై వర్కింగ్ పేపర్ తయారు చేయబడిందని, దీనిలో భాగంగా ఈ నెల 1 నుండి 20 వరకు వివిధ వర్గాల నుండి ప్రజా సంప్రదింపుల ద్వారా వారి ఆలోచనలు, సూచనలను సేకరించాలని సంకల్పించిందన్నారు. ఇందుకుగాను క్యూఆర్ కోడ్ టెక్నాలజీతో కూడిన మొబైల్ అప్లికేషన్ ద్వారా సులభంగా అభిప్రాయాలు తెలియజేయవచ్చునన్నారు. అదేవిధంగా జిల్లాలోని ప్రతి గ్రామ, వార్డులలో గ్రామ, వార్డు సభలను నిర్వహించడం ద్వారా ఎక్కువ మంది ప్రజల అభిప్రాయాన్ని సేకరిస్తుందన్నారు. ఈ సమావేశాలను పర్యవేక్షించడానికి ప్రతి మండలానికి, మున్సిపాలిటీకి ఒక సీనియర్ అధికారిని నియమిస్తామని తెలిపారు. జిల్లా స్థాయిలో గ్రామ, వార్డు సభలను నిర్వహించడానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, గ్రామ, వార్డు సచివాలయాల విభాగాలు బాధ్యత వహిస్తాయన్నారు. కింద తెలియపరచిన క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలు తమ అభిప్రాయాలను వెల్లడించి ప్రభుత్వ విధానాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు.

# టిడ్కో హౌసెస్ సందర్శించిన హెల్త్ ఆఫీసర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం స్థానిక 54/4 సచివాలయం పరిధిలోని టిడ్కో హౌసెస్ సందర్శించారు. అక్కడ హౌసింగ్ బ్లాక్ల మధ్యలో పెరిగి ఉన్న వీడ్ ప్లాంట్స్‌ను క్లియర్ చేయవలసిందిగా సూచించారు. అక్కడ హౌస్ హెల్డ్ సరిపడా కార్మికులు లేరని గుర్తించి.. అదనంగా పారిశుద్ధ్య కార్మికులను కేటాయిస్తామని తెలిపారు. అదేవిధంగా ప్రతినెల టిడ్కో హౌసెస్ కాంప్లెక్స్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, అక్కడ ఉన్న పారిశుద్ధ్యానికి సంబంధించి ఎటువంటి లోపాలున్నా.. వాటర్ క్లియర్ చేస్తామని తెలిపారు. దోమల వల్ల వచ్చే వ్యాధులకు సంబంధించి నివారణ చర్యల కోసం ఢీకో హౌసెస్ కాంప్లెక్స్ లో రెగ్యులర్‌గా ఫాగింగ్ ఆక్టివిటీ కూడా చేపడుతున్నామని తెలియజేశారు.

# డ్రోన్ కెమెరాలతో నిఘా

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఇకపై సాంకేతికతతో అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, నేరాల నియంత్రించుటకు వినూత్న చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ కృష్ణకాంత్ తెలిపారు. అడిషనల్ ఎస్పీ సౌజన్య సూచనల మేరకు నెల్లూరు పట్టణ, శివారు, నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ కెమెరాల ద్వారా సంబంధిత డిఎస్పి ఆధ్వర్యంలో ఆయా సీఐ, ఎస్ఐలు మంగళవారం పర్యవేక్షించారు. జిల్లాలోని శివారు ప్రాంతాలలో నేరాలకు చెక్ పెడుతూ, డ్రోన్ల ద్వారా జల్లెడ పడుతున్నారు. అందులో భాగంగా నేడు ఓపెన్ డ్రింకింగ్‌పై ఉక్కుపాదం మోపుతూ కేసు నమోదు చేశారు. నేర నియంత్రణ లక్ష్యంగా క్రైమ్ ప్రోన్ ఏరియాలపై డ్రోన్ కెమెరాలతో నిఘా నిరంతరం ఉంటుందని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, సెల్ఫోన్ డ్రైవింగ్, ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక దృష్టిసారించి , నేరాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న నిశితమైన ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేశారు.

### దివ్యాంగులకు అండగా..

# మదినిండా పండుగ



(మొదటి పేజీ తరువాయి)

కన్వెన్షన్ సెంటర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే సభా ప్రాంగణానికి ట్రై సైకిళ్లు చేరుకున్నాయి. ట్రై సైకిళ్ల పంపిణీ అనంతరం నెల్లూరు రూరల్ నియోజకవర్గస్థాయి తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరగనుంది.

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి.. రాజకీయాల్లో సరికొత్త ఒరవడికి శ్రీకారం చుడుతూ.. పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఎమ్మెల్యేల సహకారంతో ఇప్పటికే కోవూరు, ఉదయగిరి, కందుకూరు, కావలి నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు, దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ పూర్తి చేయగా.. ఆత్మకూరులో మంత్రి ఆనంతో ఆత్మీయ సమావేశం, ట్రైసైకిళ్ల పంపిణీ చేశారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్ల పంపిణీ చేపట్టగా.. ఇప్పటికే ఉదయగిరి, ఆత్మకూరు, కోవూరు, కందుకూరు, కావలి నియోజకవర్గాల్లో ఎంపీ వేమిరెడ్డి ట్రై సైకిళ్లు అందించారు. ఒక్కో ట్రై సైకిల్ విలువ రూ.45 వేలకు పైనే ఉండగా.. ట్రై సైకిళ్లు అందించడం తోపాటు వాటి నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో దాదాపు 100 మంది దివ్యాంగులను గుర్తించి వారికి ట్రై సైకిళ్లు అందించనున్నారు. ఇప్పటి వరకు పూర్తయిన నియోజకవర్గాల్లో దాదాపు 800 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి సంబంధించి ట్రై సైకిళ్ల పంపిణీ, ఆత్మీయ సమావేశం ఈనెల 4న బుధవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు సమీపంలోని కనుపర్తిపాడులో ఉన్న వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నారు. సమావేశానికి సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఆరోగ్యమే.. మహాభాగ్యం





(మొదటి పేజీ తరువాయి)

సాధ్యమన్నారు. నేటి నుండి ప్రారంభమయ్యే గ్రామ, వార్డు స్థాయిల యోగ శిక్షణలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. సంపూర్ణ ఆరోగ్యానికి యోగ మాత్రమే సమాధానమన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న వారికి ధన్యవాదాలు తెలిపారు. వాకింగ్ చేయలేని వారు ఇంట్లోనే ఉంటూ యోగ సాధన ద్వారా ఆరోగ్యం కాపాడుకోవచ్చని సూచించారు. యోగాంధ్ర ద్వారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సంకల్పం సాకారం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. యోగాంధ్ర లాంటి ఈవెంట్ల సందర్భాలలో మొక్కుబడిగా కాకుండా ప్రతి నిరంతర యోగ సాధన చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. జిల్లాలో 8 లక్షలకు పైగా యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్టర్ కావడం ప్రజలలో ఆరోగ్యం పట్ల పెరుగుతున్న అవగాహనకు నిదర్శనమన్నారు. యోగాంధ్ర లాంటి ప్రజాహిత కార్యక్రమాల గురించి సచివాలయాల పరిధిలో గ్రామ నాయకుల సమన్వయంతో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ అనూష, జిల్లా పర్యాటక శాఖా అధికారి ఉషశ్రీ, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, ఇందుకూరుపేట, బుచ్చి రూరల్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సఫారీ కర్మచారీల ఆరోగ్య భద్రతను బాధ్యతగా తీసుకోవాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** సఫాయి కర్మచారీల ఆరోగ్య భద్రత, సంక్షేమాన్ని ఒక బాధ్యతగా భావించి పనిచేయాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె.కార్తీక్ అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో మాన్యువల్ స్కావెంజర్స్ యాక్ట్‌పై జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం ఉద్దేశం, కమిటీ దృష్టికొచ్చిన అంశాలను సోషల్ వెల్ఫేర్ డిడి శోభారాణి వివరించారు. తొలుత నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలో పనిచేస్తున్న సఫాయి కర్మచారీల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను మున్సిపల్ ఈఈ శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నెల్లూరు నగరంలో 90మంది సఫాయికర్మచారీలు పనిచేస్తున్నారని, వీరి ద్వారా ఎక్కడా కూడా చేతులతో మలమూత్రాలు, ఇతర అపరిశుభ్ర వ్యర్థాలను తొలగించకుండా చర్యలు చేపట్టామన్నారు. సెప్టిక్‌ట్యాంకర్లతోనే తొలగిస్తున్నామని చెప్పారు. సఫాయి కర్మచారీల ఆరోగ్యభద్రత కోసం రిఫ్లెక్టింగ్ జాకెట్లు, సేఫ్టీ హెల్మెట్లు, ఫేస్ మాస్క్, హ్యాండ్ గ్లౌజ్‌లు, బూట్లు, రక్షణ దుస్తులు మొదలైన పిపిఈ కిట్లను అందించి సురక్షితంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. వీరికి రుణాలు మంజూరు చేసి సెప్టిక్ ట్యాంకర్లు, చెత్తతొలగించే వాహనాలు అందించి ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తయితే సెప్టిక్‌ట్యాంక్‌లు లేకుండా నేరుగా కనెక్షన్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి అనుసంధానించవచ్చన్నారు. ఈ పనులు త్వరగా పూర్తి చేసి రూపాయికే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు ఇవ్వాలని పురపాలకశాఖ మంత్రి నారాయణ ఆదేశాలిచ్చారని, ఆ మేరకు త్వరలోనే పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కమిటీసభ్యులు జి.చిన్నారావు, కె.పెంచలయ్య, సిహెచ్.లావణ్య, ఎ.మురళీ సఫాయి కర్మచారీల సమస్యలను ప్రస్తావించారు. సఫాయి కర్మచారీలకు క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు నిర్వహించాలని, మెరుగైన వైద్యం అందించాలని, ఈఎస్ఐ కార్డులు అందించాలని, మున్సిపల్ కార్పొరేషన్ నుంచి వారి వాహనాలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు అన్ని అందేలా చూడాలని, కార్పొరేట్ పాఠశాలల్లో సఫాయి కర్మచారీల పిల్లలకు రాయితీలు కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ కె కార్తీక్ మాట్లాడుతూ.. సఫాయి కర్మచారీల సంక్షేమానికి అన్నిశాఖల అధికారులు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సఫాయి కర్మచారీల్లో అర్హులైన వారిని గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ప్రతిమూడునెలలకొకసారి మెడికల్ క్యాంపులు తప్పనిసరిగా నిర్వహించి మెరుగైన వైద్యసేవలు అందించాలన్నారు. నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి వీరికి అన్ని పెండింగ్ బిల్లులు చెల్లించి, ప్రతినెలా కూడా క్రమంతప్పకుండా బిల్లులు అందించాలని ఆదేశించారు. సఫాయి కర్మచారీలకు గుర్తింపుకార్డులు, ఈఎస్ఐ హెల్త్‌కార్డులు అందించాలన్నారు. ఒక మెగా క్యాంపును ఏర్పాటు చేసి సఫాయి కర్మచారులకు ఇళ్లు, వైద్యసేవలు, ఆరోగ్యకార్డులు అందించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అన్ని సచివాలయాల్లో కూడా సెప్టిక్ ట్యాంకులను మున్సిపాలిటీల్లో సఫాయి కర్మచారీల సెప్టిక్ ట్యాంకు వాహనాల ద్వారా తక్కువ ధరకు తొలగించే అవకాశం వుందని, దీనిపై ముమ్మర ప్రచారం చేయాలని, సెప్టిక్ ట్యాంకుల కోసం టోల్ ఫ్రీ నెంబరు 14420 నెంబరును డిస్‌ప్లే చేయాలని సూచించారు. ప్రస్తుతం యోగాంధ్ర కార్యక్రమాలు జరుగుతున్నందున సఫాయికర్మచారీలను భాగస్వామ్యులు చేస్తూ ఒక యోగాంధ్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించాలని, తాను కూడా హాజరవుతానని చెప్పారు. అనంతరం సఫారీ కర్మచారీలు తమ సమస్యలను ఇంచార్జ్ కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈలు అశోక్‌కుమార్, వెంకటరమణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చైతన్య, మహిళా పోలీసుస్టేషన్ సిఐ సిహెచ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ క్రాక దేవాలయాల్లో చోరీ

- 5 దేవాలయాల్లో హుండీ పగలగొట్టిన దుండగులు
- సంఘటన స్థలాలను పరిశీలించిన
- కలిగిరి సీఐ, జలదంకి ఎస్ఐలు





**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలోని బ్రాహ్మణక్రాకలో సోమవారం అర్థ రాత్రి గుర్తు తెలియని దుండగులులోని 5దేవాలయాల్లో చోరీకి పాల్పడ్డారు. అన్ని దేవాలయాల్లో తలుపులు పగలగొట్టి, ఆవరణలో ఉన్న హుండీలను కూడా పగలగొట్టి అందులో ఉన్న నగదు దోచుకెళ్ళారు. గ్రామంలోని సాయి నాథ్‌ని ఆలయం, శివాలయం, వీరబ్రహ్మేంద్ర్ని ఆలయం, పోలేరమ్మ తల్లి ఆలయం, గంగమ్మతల్లి ఆలయాల్లో హుండీలను పగలగొట్టి నిర్మానుష ప్రాంతాలకు తీసుకెళ్లి అందులో ఉన్న నగదును దోచుకున్నారు. మంగళవారం ఉదయం ఆయా దేవాలయాల అర్చకులు పూజలు చేసేందుకు ఆలయాలు వద్దకు చేరుకోకగా తలుపులు పగులుగొట్టి ఉండడాన్ని చూసి గమనించారు. ఈ విషయాన్ని గ్రామ ప్రజలందరికీ తెలియజేయడం జరిగింది. ప్రజలు సమాచారాన్ని పోలీసులకు అందించారు. కలిగిరి సీఐ వెంకటనారాయణ, జలదంకి ఎస్ఐ లతీపున్నిసాలు తమ సిబ్బందితో చోరీ జరిగిన దేవాలయాలను పరిశీలించారు. అనంతరం నెల్లూరు నుంచి క్లూస్ టీమ్‌ని పిలిపించి వేలిముద్రలను సేకరించారు. ఈ సందర్భంగా జలదంకి ఎస్ఐ లతిపున్నిషా మాట్లాడుతూ.. దేవాలయాల్లో హుండీలో ఉన్న చిన్నాపాటి చిల్లర్ నకుదును వారు తీసుకొని వెళ్ళినట్లు తెలుస్తుంది ఆలయాల్లో ఇతర విగ్రహాలు, ఆభరణాలు, జోలికి, వారు వెళ్లలేదు మద్యం సేవించిన తాగుబోతులు ఈ చర్యకు పాల్పడి ఉండొచ్చని ఆమె వివరించారు.

# ఘనంగా సోమిరెడ్డి జన్మదిన వేడుకలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** సర్వేపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకల కార్యక్రమాన్ని మంగళవారం మండల పార్టీ నాయకులు ఘనంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సోమిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసినారు. సోమిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ యువత నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, కొత్తపల్లి రమేష్ కుమార్, విష్ణువర్ధన్ రావు శర్మ, దండు శ్రీనివాసులు, దీనయ్య, అక్కయ్య గారిఏడుకొండలు, తొండమనాటి శ్రీధర్, షేక్ అలిముత్తు, బొలిగర్ల శ్రీనివాస్ యాదవ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుక్కలు, కోతులను నివారించాలని వినతి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణంలో కుక్కలు, కోతులను నివారించాలని మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లాకు టీడీపీ నాయకుడు షేక్ గాజుల షర్పుద్దీన్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుక్కలు, కోతుల వల్ల వీధుల్లో వృద్ధులు, మహిళలు, చిన్నారులు తిరగాలంటే భయాందోళనకు గురవుతున్నారు. పలువురి వృద్ధులు, చిన్నారులపై దాడులు చేసిన ఘటనలు అనేకం ఉన్నాయ న్నారు. ప్రధాన రహదారులపై గుంపులుగుంపులుగా తిరుగుతుండడంతో వాహనదారులు సైతం ప్రమాదాలకు గ రవుతున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## విధుల్లో అలసత్వం వీడనాడాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు విధుల్లో అలసత్వం విడనాడి బాధ్యతగా విధులు నిర్వహించాలని ఐసీడీఎస్ సీడీపీవో సునీత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సెయింటేమేరీస్ పాఠశాలలో ప్రాజెక్టు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రాల పరిధిలోని ప్రీస్కూల్ చిన్నారుల నమోదు చేపట్టాలన్నారు. వేసవి సెలవులు ముగిసినందున కేంద్రాలను శుభ్రం చేసి చిన్నార లు ఆకర్షించేలా తీర్చిదిద్దాలన్నారు. కేంద్రాలకు వచ్చే లబ్దిదారులకు పౌష్టికాహారం అందజేసి అవగాహన కల్పిం చాలన్నారు. కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటించాలని, అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు షేక్ షాను, తేజస్విని, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకట రెడ్డి విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన వీబీఆర్




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** రోడ్డు విస్తరణలో భాగంగా గతంలో తొలగించిన దివంగత నేత ఆనం వెంకు రెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ ఏర్పాట్లను వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పరిశీలించారు. మంగళవారం స్థానిక ముత్తుకూరు గేట్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ నెల్లూరు నగర అధ్యక్షుడు మామిడాల మధు, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుమారుడు శుభకర్ రెడ్డి స్థానిక ముఖ్య నాయకులు, కార్పొరేటర్లతో విజయ భాస్కర్ రెడ్డి పరిశీలించి ఏర్పాట్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈనెల 8న ఆదివారం విగ్రహ పునః ప్రతిష్టకు పనులు వేగవంతం చేయాలని కోరారు.

నెల్లూరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత ఆనం వెంకట రెడ్డి విగ్రహ పున ప్రతిష్టకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. గతంలో తొలగించిన విగ్రహాన్ని సింహపురి సేవాసమితి ఆధ్వర్యం లో ఆవిష్కరణ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీటి విడుదల

- ఐఏబీ తీర్మాణ నిబంధనల ప్రకారమే కేటాయింపులు
- 1.60 లక్షల ఎకరాలకు..16 టీఎంసీల నీరు సిద్ధం
- తెలుగు గంగ పర్యవేక్షక ఇంజినీ రాధాకృష్ణారెడ్డి




నెల్లూరు (వేదాయపాళెం), మేజర్ న్యూస్ : జలవనరులశాఖలో అంతర్భాగమైన కండలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతాల్లో రెండవ పంటకు సిద్ధమవుతున్న రైతాంగానికి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలుగు గంగ పర్యవేక్షక ఇంజనీర్ నర్ల రాధాకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం కండలేరు జలాశయాన్ని సందర్శించిన ఆయన అక్కడి స్థితిగతులు, నీటివిడుదల ప్రక్రియపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక దర్గామిట్ట వద్ద ఉన్న తెలుగు గంగ వలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐఏబీ తీర్మాణం ప్రకారం కండలేరు జలాశయం కింద 1.60 లక్షల ఎకరాల ఆయకట్టు పంటలకు సాగునీరు అందించే ఉద్దేశ్యంతో 16 టీఎంసీల నీరు సిద్ధంగా ఉంచామన్నారు. ప్రస్తుతం కండలేరు రిజర్వాయర్ హెడ్ రెగ్యులేటర్ నుంచి ఔట్లో ద్వారా రోజు వారి కోటా కింద 945 క్యూసెక్కులు, లో లెవల్ స్లూయిజ్ ద్వారా 60 క్యూసెక్కులు, హై వాలెవల్ స్లూయిజ్ ద్వారా మరో 60 క్యూసెక్కుల చొప్పున మొత్తం 1065 క్యూసెక్కుల నీటిని బయట ప్రాంతాలకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు కండలేరు రిజర్వాయర్ కింద రెండవ పంట సాగుకు సంబంధించి 1.60 లక్షల ఎకరాల పంట సాగు లక్ష్యం కాగా.. ఇప్పటివరకు 75 వేలు లోపు ఎకరాలలో రైతులు దశల వారీగా పంటలు సాగు చేస్తున్నారని, మిగిలిన రైతులు కూడా త్వరితగతిన ప్రక్రియను ప్రారంభించి వేగవంతం చేయాలని ఆయన సూచించారు.

## 3.64 లక్షల ఎకరాలకు సాగునీరు లక్ష్యం

● సోమశిల పర్యవేక్షక ఇంజనీర్ బీవీ రమణారెడ్డి



జిల్లా వరప్రసాదినిగా ప్రాధాన్యతను సంతరించుకున్న సోమశిల రిజర్వాయర్ నుంచి ఈ ఏడాది 2వ పంటకు సంబంధించి మొత్తం 3.64 లక్షల ఎకరాల ఆయకట్టుకు ఐఏబీ తీర్మాణం ప్రకారం సాగునీరు అందిస్తున్నట్లు సోమశిల పర్యవేక్షక ఇంజనీర్ బీవీ రమణా రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక దర్గా మిట్ట వద్ద ఉన్న సోమశిల సర్కిల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐఏబీ తీర్మాణం ప్రకారం రెండవ పంటకు సంబంధించి 3.64 లక్షల ఎకరాల లక్ష్యంలో భాగంగా 1.44 లక్షల ఎకరాలు సోమశిల రిజర్వాయర్ పరిధిలోనూ.. మరో 2.20 లక్షల ఎకరాల ఆయకట్టు ఇరి గేషన్ పరిధిలోకి వస్తాయన్నారు. ఐఏబీ తీర్మాణం ప్రకారం రోజువారి కోటా కింద డెల్టాకు 2400 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నీటి విడుదల ప్రక్రియ ఆగస్టు నెలాఖరు వరకు కొనసాగుతుందని, మధ్యలో వర్షాలు కురిస్తే నీటి విడుదల కోటాను కొంతమేర తగ్గించడం జరుగుతుందన్నారు. ఈనెల 7న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చేతుల మీదుగా నార్త్ ఫీడర్ కెనాల్ (ఎన్ఎఫ్‌సీ) ద్వారా 60 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం సోమశిల రిజర్వాయర్ నుంచి సౌత్ ఫీడర్ కెనాల్, కావలి కెనాలు నీటిని విడుదల చేసేందుకు నీటిని సిద్ధంగా ఉంచామని, రైతుల కోరిక మేరకు నీటి విడుదల ప్రక్రియ ప్రారంభం అవుతుందన్నారు. పెండింగ్లో ఉన్న ఫైడనింగ్ ఫేజ్-2, గేట్లకు రోప్లు ఏర్పాటు చేసే పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరు గుతుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రోత్సాహం, ఉన్నతాధికారుల మార్గ దర్శకాలు, రైతులు, ప్రజల భాగస్వామ్యంతో సోమశిల రిజర్వాయర్‌ను పురో గాభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆయన తెలిపారు.

# మహిళలు స్వయం ఉపాధితో జీవనోపాధిని పెంపొందించుకోవాలి

**కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు**




వింజమూరు, మేజర్‌న్యూస్ : మహిళలు స్వయం ఉపాధితో తమ జీవనోపాధిని పెంపొందించుకోవాలని కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు తెలిపారు. మంగళవారం భారత సంకల్ప కృషి అభియాన్ పథకం ద్వారా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వయం సహాయక సంఘ సభ్యులు వ్యవసాయ శాఖ సచివాలయ సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆరు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం కోఆర్డినేటర్ సుజాత మాట్లాడుతూ.. మహిళలు చిరుధాన్యాలతో అనేక విధాలుగా తయారు చేసుకుని ఉపాధిని పొందే అవకాశం ఉందన్నారు. కొందరు అవకాశం లేక శక్తి ఉన్న చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. మహిళలు ఆరోగ్య రక్షణ పిల్లల సంరక్షణ తదితర అంశాలను ఎలా చేయాలన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. గృహపరిశ్రమలుగా కూరగాయల పెంపకం బిస్కెట్ల తయారీ కొవ్వొత్తుల తయారీ బాంబు తయారీ తదితర అంశాలను తీసుకొని అందుకు సంబంధించిన యూనిట్లను ఏర్పాటు చేసుకున్నట్లయితే కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా ఏదైనా అవసరమైన సలహాలు సూచనలు అందజేస్తామన్నారు. అదేవిధంగా వెరైటీ ఆల్బమ్స్ తోపాటు ఆన్లైన్ డిజిటల్ మార్కెట్‌కు అనుసంధానం చేసుకోవాలన్నారు. ఏదైనా ఒక బ్రాండ్ ఏర్పాటు చేసుకొని చిరుధాన్యాలతో తయారయ్యే అనేక రకాలైనటువంటి తినుబండారాలను తయారు చేస్తూ మార్కెటింగ్ కు అవకాశం కల్పించుకొని తద్వారా అదనపు ఆదాయాన్ని పొందాలన్నారు. కోళ్ల పెంపకం పెరటి తోటల పెంపకం మిద్ది తోటల పెంపకం తదితర పెంపకాల ద్వారా అనుకున్న ఆదాయాన్ని పొందవచ్చు అన్నారు. అంతే కాకుండా ప్రస్తుతం అరటి నారా తీసే యంత్రం అందుబాటులో ఉందని కావలసినవారు గ్రూపులుగా ఏర్పడి తీసుకున్నట్లయితే లాభాలను పొందవచ్చు మరి ఇతర పంటలతో కూడా ఉత్పత్తులను తయారు చేసుకోవచ్చన్నారు. మహిళలు ఎక్కువగా విలువ ఆధారిత ఉత్పత్తులను చేయాలని తెలిపారు. రాగులు మొక్కజొన్నలు ఆకుకూరలతో రకరకాల పదార్థాలను ఉత్పత్తి చేయవచ్చన్నారు. గిట్టుబాటు ధరలు లేని ఎడల విలువ ఆధారిత పంటలను పండించుకోవాలని తెలిపారు. గ్రామంలోని మహిళలు కొత్త కొత్త ప్రాజెక్టులు చేస్తున్నారని కానీ వారు బయటకు రావడం లేదన్నారు. కెవికె ప్రధాన శాస్త్రవేత్త శివ జ్యోతి మాట్లాడుతూ రైతులు, గ్రామస్తులు కలిసి ఒక నూతన వస్తువులను ఉత్పత్తి చేసేందుకు గ్రూపులుగా ఏర్పడి తయారు చేసుకోవచ్చు అని తెలిపారు. తద్వారా తమ జీవనోపాధిని పెంపొందించుకునే అవకాశం ఉందన్నారు. విద్య తోటలు పెంపకంతో ఆరోగ్యం ఆదాయం రావడమే కాకుండా స్వచ్ఛమైన వంట వస్తుందన్నారు. మిద్దెతోటలకు రసాయనకి ఎరువులు కాకుండా సేంద్రియ ఎరువులతో అనగా వానపాముల ఎరువు కంపోస్టు విలువలను ఉపయోగించి కూరగాయలను పండించవచ్చన్నారు. దానివల్ల ఆరోగ్యం ఆనందం ఆదాయం పొందే వీలు ఉందన్నారు ఎవరైనా గ్రూపు సభ్యులు ఏదైనా యూనిట్ స్థాపించుకోవాలనుకుంటే ఒక లీడర్ ద్వారా ముందుగా విషయాన్ని తెలియజేసి అందరు సంబంధించిన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త వినీత ఏడిఏ పి.చంద్రభాను, ఏవో శ్రీహరి నారాయణ, ఏఈఓ శిల్పకళ స్వయం సహాయక సభ్యులు సచివాలయ వ్యవసాయ శాఖ సహాయకులు రైతులు తదితరులు హాజరయ్యారు.



# విద్యార్థుల అభ్యున్నతికి కృషి

● అదాని కృష్ణపట్నం పోర్ట్ సీఈఓ జగదీష్ పటేల్



ముత్తుకూరు, మేజర్‌న్యూస్ : కృష్ణపట్నం పోర్టు పరిసర ప్రాంతాల విద్యార్థుల అభ్యున్నతికి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అదాని కృష్ణపట్నం పోర్టు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా మండలి పదవ తరగతి, ఇంటర్మీడియట్ 2025 బోర్డు పరీక్షలలో 90శాతం అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన కృష్ణపట్నం, ముత్తుకూరు జడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు వరగలిలోని జడ్పీ హై స్కూల్, ముత్తుకూరులోని అదానీ విద్యా మందిర్‌లకు చెందిన 38 మంది విద్యార్థులను మంగళవారం ఆదాని కృష్ణపట్నం పోర్టు తరపున సీఈవో సత్కరించారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ మాట్లాడుతూ.. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సిఎస్ఆర్ అదానీ ఫౌండేషన్ ద్వారా పోర్టు పరిసర ప్రాంతాల అభివృద్ధి నిబద్ధతను నెరవేరుస్తుందని అదాని ఫౌండేషన్ ద్వారా పోర్టు పరిసర ప్రాంతాలకు గ్రామాల్లో విద్యా అభివృద్ధిపై కృషి చేస్తుందని తెలిపారు. బోర్డు పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులందరినీ చూసి ఎంతో గర్విస్తున్నట్లు పేర్కొన్నారు. అదాని కృష్ణపట్నం పోర్టు పరిధిలోని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల విద్యా నైపుణ్యం కోసం అదానీ ఫౌండేషన్ అదానీ పోర్టు మరింత సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సిఎస్ఆర్ నిధుల ద్వారా అదానీ ఫౌండేషన్ ద్వారా సాయంత్రం కోచింగ్ తరగతులను నిర్వహించి, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద ప్రాజెక్ట్ ఉత్థాన్ ద్వారా వారికి స్టడీ మెటీరియల్‌లను అందించిందని, దీని ఫలితంగా వారు పదో తరగతి, పన్నెండో తరగతి బోర్డు పరీక్షలలో అధిక మార్కుల శాతం సాధించగలిగారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 200 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ పంచాయతీ నాయకులు గ్రామ ప్రతినిధులు, అదానీ పోర్ట్, అదానీ ఫౌండేషన్ అధికారులు, జడ్పీ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్లు శ్రీనివాసులురెడ్డి, సరళ తదితరులు పాల్గొన్నారు.

## బంగారుకుటుంబానికి స్థలం కేటాయిస్తాం

● స్థలపరిశీలనగావించిన తహశీల్దారు



ఆత్మకూరు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం రూపొందించిన బంగారు కుటుంబం పథకంద్వారా ఎంపికైన గిరిజనమహిళ జ్ఞానమ్మ కుటుంబానికి ఇంటిస్థలం, మేకలకు దొడ్డిఏర్పాటుకు స్థలం త్వరలో కేటాయించేలా చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు తహశీల్దారు బి.సోమ్లానాయక్ పేర్కొన్నారు. ఇటీవల ఆత్మకూరులో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో మండలంలోని చెర్లోయడవల్లికి చెందిన గిరిజన మహిళ బంగారు కుటుంబంకు ఎంపికై తన బాధలు వివరించడం మార్గదర్శకులుగా ఎంపికైన సాహొఫౌండేషన్ నిర్వాహకులు నాగేశ్వరరావు ఆ కుటుంబాన్ని దత్తత తీసుకునేలా నిర్ణయించడం తెలిసిందే. అందులోభాగంగా జ్ఞానమ్మ కుటుంబ పోషణకు మేకలు కొనుగోలు చేసేలా నాగేశ్వరరావు ఒక లక్షరూపాయలకు స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని ద్వారా అందజేసిన విషయం కూడా విధితమే. కాగా జ్ఞానమ్మకు ఇంటినిర్మాణానికి, మేకలదొడ్డి ఏర్పాటుకు గాను మంగళవార& తహశీల్దారు సోమ్లానాయక్ గ్రామానిక వెళ్ళి స్థల పరిశీలనగావించారు. ఈఅంశాన్ని ఆర్డీవో పావని దృష్టికి తీసుకెళ్ళి చర్చిస్తానని, ఇతర అధికారులతో కూడా మాట్లాడుతానని, ఆర్డీవో ఆదేశాలమేరకు జ్ఞానమ్మకు స్థల కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని తహశీల్దారు సోమ్లానాయక్ పేర్కొన్నారు.

# గోకులాల బిల్లుల కోసం ఎదురుచూపు

**బిల్లులు అందక లబ్ధిదారుల ఆవేదన**




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ హామీతో వేలాది రూపాయల కొత్త చేసి ఇనిగో కులాల నిర్మించుకున్న పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోకులాల బిల్లుల కోసం కిరణాలు ఎదురు చూడాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 90 శాతం రాయితీ వస్తుందని నమ్మకంతో వడ్డీకి అప్పులు తెచ్చి రైతుల మినీ గోకులాల నిర్మించు కున్నారు. నిర్మాణం చేసి నాలుగు నెలలైనా ఇప్పటి వరకు బిల్లులు మంజూరు చేయలేదని రైతులు వాపోవుచున్నారు. పశువులకు సౌకర్య వంతంగా ఉంటుందన్న భావనతో వారు సంబం ధిత శాఖ నుంచి అనుమతులు తీసుకొని గోకు లాల నిర్మాణం చేపట్టారు. రెండు పశువులకు 1.15 లక్షలు నాలుగు పశువులకు 1.85 లక్షలు ఆరు పశువులకు రెండు పాయింట్ ఎనిమిది సున్నా లక్షలు మంజూరు చేయమన్నట్లు ప్రభు త్వం ప్రకటించింది అందులో 9శాతం ప్రభుత్వం రాయితీ కల్పించింది. నిర్మాణం పూర్తి అయిన తర్వాత బిల్లుల చెల్లింపులకు ఏర్పాటు చేసింది ఈ క్రమంలో మండలంలో 17 గోకులాలను మంజూరు చేశారు. అందులో 13 గోకులాలను పూర్తి చేసుకున్నారు. పనులు పూర్తిచేసిన వెంటనే బిల్లు వస్తాయన్న ఆశతో పశుపోషకులు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలు పూర్తి చేశారు. అయితే పనులు పూర్తి చేసి నాలుగు నెలలు గడుస్తున్న ప్రభుత్వం బిల్లును మంజూరు చేయలేదు దీంతో గోకులాల నిర్మాణాలకు అప్పు చేసి నిర్మించుకు న్నందున వడ్డీలు పెరిగిపోతు న్నాయని వాపోవు చున్నారు. పూర్తయిన వాటికి ఎప్పటికీ బిల్లులు రాకపోవడంతో మిగిలినవారు ఆసక్తి చూపడం లేదు. మినీ గోకులాల బిల్లుల విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని, త్వరలో బిల్లులు వచ్చేలా తగిన ప్రయత్నం చేస్తానని ఏపీఓ సుభాషిని తెలియజేశారు.

# 20వేల సోలార్ విద్యుత్ రిజిస్ట్రేషన్లు లక్ష్యం..



- ఇప్పటి వరకు 5180 రిజిస్ట్రేషన్లు నమోదు..
- 856 సర్వీసులు రిలీజ్.. 800 మందిఖాతాల్లో సబ్సిడీ జమ
- 3,123 కిలోవాట్ల సోలార్ పవర్ విడుదల
- సూర్యఘర్ పథకం నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర

**నెల్లూరు (వేదాయపాళెం), మేజర్‌న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్ష మేరకు విజన్-2047లో భాగమైన ప్రధానమంత్రి సూర్యఘర్ ముస్తీ యోజన పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికిగానూ ఏపీ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, నెల్లూరు జిల్లా పరిధిలో 20వేల సోలార్ విద్యుత్ రిజిస్ట్రేషన్లు లక్ష్యంగా ఎంచుకున్నట్లు సూర్యఘర్ పథకం నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర తెలిపారు. మంగళవారం స్థానిక విద్యుత్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికిగానూ దేశం మొత్తం మీద 1కోటి మంది ప్రజలకు సోలార్ (సౌర) విద్యుత్ ద్వారా రాయితీ ఇవ్వాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే సౌర విద్యుత్ కనెక్షన్ల రిజిస్ట్రేషన్ చేయడమే ప్రభుత్వం లక్ష్యంగా ఎంచుకున్నట్లు తెలిపారు. అందులో భాగంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి 20వేల సోలార్ విద్యుత్ రిజిస్ట్రేషన్లు లక్ష్యంగా ఎంచుకోవడం జరిగిందన్నారు. ఈ పథకం కింద 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ను పొందవచ్చన్నారు. సోలార్ విద్యుత్ను అందరికీ చేరువ చేసి, సుస్థిర ప్రగతి సాధించాలన్న లక్ష్యంతో గత ఏడాది ఫిబ్రవరి 13 నుంచి ప్రాంభించిన సోలార్ విద్యుత్ రిజిస్ట్రేషన్ల కార్యాచరణలో భాగంగా ఇప్పటివరకు 5,180 రిజిస్ట్రేషన్లు నమోదు చేయడం జరిగిందని, గృహవినియోగ లబ్ధిదారులకు 856 సర్వీసులు రిలీజ్ చేశామన్నారు. 800 మంది సోలార్ లబ్దిదారుల బ్యాంకుఖాతాల్లో సబ్సిడీ జమచేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రన్నింగ్లో ఉన్న 856 సర్వీసులకు సంబందించి 3,123కిలోవాట్ల సోలార్ పవర్ విడుదల చేయడం జరిగిందన్నారు. సోలార్ విద్యుత్ సర్వీసుల కొరకు రిజిస్ట్రేషన్లు చేసుకున్న వినియోగదారులకు 30 రోజుల్లో సబ్సిడీ తాలూకు నగదు బ్యాంకు ఖాతాలో నేరుగా జమచేయబడుతుందన్నారు. సోలార్ విద్యుత్ కనెక్షన్ల రిజి స్టేషన్లల్లో రాయలసీమలోని 9 జిల్లాల్లోని ఎస్పీడీసీఎల్‌లో నెల్లూరు జిల్లా ఆధిక్యంలో ఉండటం విద్యుత్ ఉన్నతాధికారుల మార్గదర్శకాలు, ఇంజనీరింగ్, టెక్నికల్ విభాగాల అధికారులు, సిబ్బందిచూపిన చొరవ, భాధ్యతాయుతమైన పనితీరుకు నిదర్శనమన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ముస్తీ యోజన పథకం కింద మిగులు విద్యుత్ను గ్రిడ్‌కు పంపినట్లయితే 1 యూనిట్‌కు రూ.2.90పై చొప్పున లబ్దిదారునికి నగదు తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. సౌర విద్యుత్ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని, 25 సంవత్సరాలు గ్యారెంటీతో ఏర్పాటు చెస్తున్న సోలార్ విద్యుత్ వాడకం వల్ల 4.5 ఏళ్లలో ఖర్చు చేసిన పెట్టుబడి బిల్లులు, కరెంట్ ఆదా రూపంలో వస్తుందన్నారు. మిగిలిన 20 సంవత్సరాలపాటు ఉచితంగా విద్యుత్ సరఫరా పొందే వెసులుబాటు ఉంటుందన్నారు. ప్రధానమంత్రి సూర్యగర్ ముప్తి బిజిలీ యోజన పథకం కింద అందిస్తున్న సోలార్ విద్యుత్ వాడకాన్ని అధికారులు, సిబ్బంది తోపాటు సొంత ఇల్లు కలిగిన ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 1కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్ను ఏర్పాటు చేసుకునేందుకు రూ.70వేల నుంచి రూ.80వేల వరకు, అలాగే 2కిలోవాట్లకు రూ.1,30,00 నుంచి రూ.1,40,000 వరకు, మూడు కిలోవాట్లకు రూ.2,10,000 నుంచి రూ.2,20,000 వరకు ఖర్చవుతుందన్నారు. తాను ఎంచుకున్న కిలోవాట్ సామర్థ్యం తాలూకు నగదు చెల్లించిన వినియోగదారుడు ప్రతినెలా మీటర్ చార్జీలు మాత్రమే చెల్లించుకోవాల్సి ఉంటుందని, అదనంగా ఒక్కరూపాయి కూడా సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

# సిద్ధనపాలెంలో అగ్నిప్రమాదం

**▸ రెండు పూరీలు దగ్ధం**



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం సిద్ధనపాలెం పంచాయతీలోని గిరిజన కాలనీ మంగళవారం మధ్యాహ్నం రెండు పూరి గుడిసెలు అగ్నికి ఆహుతయ్యాయి. వంట వండుకుంటున్న సందర్భంలో నిప్పురవ్వలు గుడిసెలకు తగులుకొని కత్తి కోటయ్య కత్తి సులమయ్య అనే ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. సమాచారం అందుకున్న రెవిన్యూ అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. కట్టుబట్టలు మిగిలిన ఆ కుటుంబ సభ్యులకు తనవంతుగా నిత్యవసర వస్తువులు కూరగాయలు కొంత నగదును బోగోలు మండల తెలుగు యువత అధ్యక్షుడు అన్నంగి ఆదిశేషయ్య అందించారు.

# ఎన్ఎంయూఏ కార్మికుల నిరసన

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం తెల్లవారు జామున నేషనల్ మజూర్ యూనిటీ అసోసియేషన్ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆ సంఘ కార్మికులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి నిరసన కార్య క్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిపో అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, సూర్య నారాయణలు మాట్లాడుతూ.. కార్మికుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతూ గతనెల్లో రీజనల్ మేనేజర్‌కు వితినతప్రం అందజేసినా స్పదిం చకపోవడంతో నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ నిరసన కార్యక్రమం ఐదు రోజులపాటు కొనసాగించడం జరుగుతుందన్నారు. స్థానిక డిపో మేనేజర్ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న పక్షపాత వైఖరిపై విచారణ జర పాలన్నారు. ఆత్మకూరు డిపో గ్యారేజీ కార్యదర్శి కిశోర్ బాబు అక్రమ సస్పెన్షన్ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూఏ నాయకులు కాశీవిశ్వనాథ్, వెంకటేశ్వర్లు, శివకుమార్, శంకర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# మెగా కంటి పొరచికిత్స శిబిరం

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులో ఉన్న వైఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఈనెల ఆరవ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం నిర్వహింపబడుతుందని నిర్వాహకులు వై.రఘురామిరెడ్డి, ఎం.తిరుపాల్రెడ్డి పి.వెంగయ్యలు తెలిపారు. షేగు వెంకటేశ్వర్లు ధనలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం షేగు సుబ్బారావు నిర్మలాదేవిలు శంకర నేత్రాలయ కంటి వైద్యశాల చెన్నై వారిచే సంయుక్తంగా నిర్వహించే ఉచిత కంటి పొర చికిత్స శిబిరానికి వింజమూరు పరిసర గ్రామాల ప్రజలు వచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలన్నారు కంటి శుక్లం ఉన్నవారికి మాత్రమే కంటిపొర ఆపరేషన్ చేయబడుతుందని వారు తెలిపారు. ఈనెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు కంటి ఆపరేషన్లు నిర్వహించబడతాయని తెలిపారు. ఆపరేషన్కు వచ్చినవారికి లెన్స్, కంటి అద్దాలు ఉచితంగా అందజేస్తారని ఇతర వ్యాధులు ఉన్నవారు గతంలో వాడే మందులను తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఆపరేషన్ జరిగిన రెండు గంటల లోపుగా ఇంటికి వెళ్లవచ్చు అని తెలిపారు. ఆపరేషన్లకు వచ్చేవారు ఫోన్ నెంబర్ ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు షేగు సతీష్ కుమార్, నాగ శశికళ, ఆదిత్య, విక్రంల ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించబడుతుందని వారు తెలిపారు.

# ఉమ్మడి జిల్లాలో 50వేల సోలార్ విద్యుత్ కనెక్షన్లు లక్ష్యం

- బీసీలకు రూ 78 వేలతోపాటు అదనంగా రూ.20వేల సబ్సిడీ
- టెలీకాన్ఫరెన్స్..ఉమ్మడి జిల్లా పర్యవేక్షక ఇంజనీరు విజయన్



**నెల్లూరు/వేదాయపాళెం, మేజర్‌న్యూస్ :** ఏపీ దక్షిణప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఉమ్మడి జిల్లాల్లో 50వేల సోలార్ విద్యుత్ కనెక్షన్లు నమోదు లక్ష్యంగా అధికారులు పనిచేయాలని పర్యవేక్షక ఇంజనీరు విజయన్ సూచించారు. మంగళవారం స్థానిక విద్యుత్ భవన్ నుంచి ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ఇంజనీరింగ్ సూర్యఘర్ పథకం. టెక్నికల్ విభాగాల అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సూపరిండెంటింగ్ ఇంజనీరు విజయన్ మాట్లాడుతూ.. ప్రధానమంత్రి సూర్యఘర్ ముస్తీ యోజన పథకంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని, రిజిస్ట్రేషన్ల సంఖ్యను గణనీయంగా పెంచాలన్నారు. ప్రధానంగా బీసీ వినియోగదారులకు కేంద్రప్రభుత్వం ఇచ్చే రూ.78వేల రాయితీ తోపాటు ఏపీ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.20వేల సబ్సిడీ ఇస్తుందన్నారు. ఈనేపథ్యంలో బీసీ వినియోగదారుల నుంచి కూడా వీలైనంత ఎక్కువ సంఖ్యలో రిజిస్ట్రేషన్లు నమోదు చేయించాలని ఆదేశించారు. ప్రస్తుత జూన్ నెలలో 10వేల కనెక్షన్లు లక్ష్యంగా ఎంచుకొని అందుకనుగుణంగా ప్రతి అధికారి పనిచేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లాలోని గృహ వినియోగదా రులంతా సోలార్ విద్యుత్ వల్ల ఎన్నోరకాల ఉపయోగాలు ఉన్నాయని, సౌరవి ద్యుత్ వాడకం వల్ల చేకూరే లాభాలు, ఇతర ప్రయోజనాలపై అవగాహన పెంచుకొని సౌర విద్యుత్ సేవల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.పర్యావరణ సమతుల్యతను పరిరక్షించుకోవడంలో కీలక పాత్ర పోషిస్తున్న సోలార్ విద్యుత్ కనెక్షన్ల నిమిత్తం గృహవినియోగదారుడు చెల్లించే నగదు వివిధ రకాల ప్రయోజనాల రూపంలో నాలుగేళ్లలో తీరిపోతుందని, తరువాత 25 ఏళ్లపాటు ఉచిత కరెంట్ పొందే అవకాశం ఉంటుందన్నారు. సోలార్ వినియోగదారులకు బ్యాకు ఋణసదుపాయం కూడా ఉంటుందన్నారు. విజన్ 2047 లక్ష్యసాధనలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సోలార్ (సౌర) విద్యుత్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పిఎం సూర్యఘర్ పథకం నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర, ఉమ్మడి నెల్లూరు జిల్లాల్లోని ఇంజనీరింగ్, సూర్యఘర్ పథకం, టెక్నికల్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కిశోరవికాసం ప్రభుత్వ లక్ష్యం : సూపర్‌వైజర్ రత్నమ్మ





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కిశోరవికాసం ప్రభుత్వ లక్ష్యమని, అందుకు గాను వేసవిలో ప్రత్యేక కార్యక్రమం రూపొందించిందని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం పాతజంగాలపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎన్.నాగేశ్వరమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ప్రసంగించారు. కిశోరబాలికలు తీసుకోవాల్సిన ఆహారం, పాటించాల్సిన జాగ్రత్తలను ఆమె వివరించి అంగన్‌వాడీ కార్య కర్తలు తమ పరిధిలోని కిశోరబాలికలకు తగిన అవగాహన కల్పించాలని కోరారు. కిశోరవికాసం కార్యక్రమం మే2వతేదీ ప్రారంబించి జూన్10వతేదీ వరకు నిర్వహించాల్సి ఉందని, గ్రామాల్లో ఈ కార్యక్రమం గురించి విస్తృతంగా ప్రచారం గావించి కిశోరబాలికలకు, వారి తల్లిదండ్రులకు అవ గాహన కల్పించాలని సునీలత అంగన్‌వాడీ కార్యకర్తలను కోరారు. వేసవి శిబిరా కార్యక్రమంగా ఈ కిశోరవికాసం కార్యక్రమంను ప్రభుత్వం రూపొం దించిందన్నారు. మహిళాపోలీస్, ఏఎన్ఎం, వివోఏ తదితరుల సమ స్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. ఈనెల 3వ తేదీన కిషోరబాలికలు ఒకరినొకరు పరిచయం చేసుకోవడం, కార్యక్రమ లక్ష్యాలు వివరించడం జరిగిందని, ఈనెల6వతేదీ రుతుక్రమం, పరిశుభ్రత, లైంగిక విద్య పట్ల అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. 9వతేదీన పునరుత్పత్తి ఆరోగ్యం, బాల్యవివాహాల వలన కలి గెడి దుష్ప్రభావాలు గురించి. 13వ తేదీన బాలల హక్కులరక్షణ, పివోసి ఎస్‌వో చట్టం గురించి, 16వతేదీన కౌమారదశలో (కిశోరదశ) రక్తహీనత బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, 20వతేదీన ఆడపిల్లల లింగవివక్ష, అసమానతలు గురించి, 23వతేదీన ఉన్నతవిద్య నైపుణ్యాలు, కెరీర్ మార్గదర్శకత్వం గురించి, 27వతేదీన సైబర్‌నేరాలు, ఆన్‌లైన్ భద్రత, వివిద సమస్యలు ఎదుర్కోవడం గురించి, 30వతేదీన ఆర్థికఅంశాల నిర్వహణ, పొదుపు గురించి అవగాహన కల్పించామన్నారు. మంగళవారం కౌమారబాలికల నాయకత్వం, సాధికారత గురించి అవగాహన కల్పించా మన్నారు. ఈనెల6వతేదీన శారీరకవ్యాయామం, క్రీడలు, ఆటల ప్రాము ఖ్యత గురించి, 10వతేదీన బ్యావివాహాల వలన కలిగెడి దుష్ప్రభావాలు, నివారణ గురించి అవగాహన కల్పించాలని ఆమె అంగన్‌వాడీ కార్యకర్తలకు సూచించారు. జూన్4వతేదీన అందరూ తమ పరిధిలోని కిషోరబాలికల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించాలని సునీలత కోరారు. కిషోరబాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, తీసుకోవాల్సిన, పాటించా ల్సిన జాగ్రత్తల గురించి సూపర్‌వైజర్ నాగేశ్వమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌కె, అంగన్‌వాడీ కార్యకర్తలు జి.కామేశ్వరి, ఎస్.కవిత, ఎం.లక్ష్మినరసమ్మ, కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ముందుకుసాగని గృహనిర్మాణం

- 14.7శాతం మాత్రమే నిర్మాణాలుపూర్తి
- ప్రారంభంకానివి 209

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో ఏడాది కాలంగా మంజూరైన పక్కాగృహాల నిర్మాణం పరిస్థితి చూస్తుంటే ఏమాత్రం ముందుకు సాగడం లేదు. మండలంలో ఈనెల 22వ తేదీ నాటికి పరిశీలిస్తే కేవలం 14.7శాతం గృహాలు మాత్రమే పూర్తికాగా 209 గృహాల పనులు ప్రారంభం కాకపోగా 363 గృహాలు పునాదులకే పరిమితమై ఉన్నాయి. నుడా, పిఎంఏవై పథకాల ద్వారా ఆత్మకూరు మండలానికి 2024-25 ఆర్థికసంవత్సరంకుగాను 793గృహాలు ప్రభుత్వం నుండి మంజూరయ్యాయి. అందులో 117గృహాల నిర్మాణాలు పూర్తికాగా 209 నిర్మాణాలు ప్రారంభం కాలేదు. 363గృహాలు పునాదులకన్నా తక్కువలో నిలిచిపోయి ఉన్నాయి. 37గృహాలు పునాదుల స్థాయిలో, 11గృహాలు లింటిల్‌లెవల్‌లో, 24గృహాలు రూఫ్ లెవల్‌లో, 32గృహాలు శ్లాబ్‌లెవల్‌లో ఉన్నాయి. ప్రభుత్వం ఒక్కో గృహానికి 1.75లక్షల రూపాయలు వంతున మంజూరు చేస్తుండగా ఇటీవల అదనంగా బిసిలు, ఎస్‌సిలకు 50వేలరూపాయలు, ఎస్‌టిలకు 70వేల రూపాయల వంతున మంజూరుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయినా గృహనిర్మాణంలో పురోగతి అత్యంత నీరసంగా కన్పిస్తోంది. కాగా మండలంలో గృహాలు మంజూరు చేయాలంటూ ఆన్‌లైన్‌లో 919మంది దరఖాస్తులు చేసుకోగా వారిలో 595మందిమాత్రమే తగిన డాక్యుమెంట్లు జతపరచగా మిగతావారు జతపరచలేదు. మండలంలోని అప్పారావుపాళెంలో ఆరుగృహాలకుగాను 2పూర్తయ్యాయి. ఆరవేడులో 1గృహంకాగా అది పూర్తయింది. బండారు పల్లిలో 26కుగాను ఒక్కటికూడా పూర్తి కాలేదు. బట్టేపాడులో 34 గృహాలకుగాను 3పూర్తయ్యాయి. బోయలచిరువెళ్ళలో 55 గృహాలకుగాను 9 పూర్తయ్యాయి. చెర్లోయడవల్లిలో 45గృహాలకుగాను 10పూర్తయ్యాయి. దేపూరులో 2ఇళ్ళకుగాను ఒక్కటికూడా పూర్తికాలేదు. కరటంపాడులో 59గృహాలకుగాను 3పూర్తయ్యాయి. మహిమలూరులో 165గృహాలకుగాను 15పూర్తయ్యాయి. మురుగుళ్ళలో 21గృహాలకుగాను నాలుగు పూర్తికాగా నాగులపాడులో నాలుగు గృహాలకుగాను ఒక్కటి కూడా పూర్తికాలేదు. నల్లపురెడ్డిపల్లిలో 7గృహాలకుగాను ఐదు పూర్తయ్యాయి. నారంపేటలో 8గృహాలకుగాను ఒక్కటి కూడా పూర్తికాలేదు. నువ్వూరు పాడులో 8గృహాలకుగాను నాలుగు పూర్తయ్యాయి. పడకండ్లలో 23 ఇళ్ళకుగాను 8పూర్తికాగా పమిడిపాడులో 4ఇళ్ళకుగాను నాలుగు పూర్తికాగా రామస్వామిపల్లిలో 17కుగాను ఒక్కటి, రావులకొల్లులో 3కుగాను 3, వాసిలిలో 76కుగాను 18, వెన్నవాడలో 5కుగాను 3పూర్తయ్యాయి. అర్హులందరికీ అవసరమైనన్ని గృహాలు మంజూరుచేయించేందుకు ఆత్మకూరు అభివృద్ధిప్రదాత, రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి సిద్ధంగా ఉండగా గృహాలను వెంటనే ప్రారంభించి పనులు పూర్తిచేయాలని పదేపదే అధికారులు కోరుతున్నా ఆత్మకూరు మండలంలో గృహనిర్మాణం అత్యంత నత్తనడకన సాగుతోంది. మరి పురోగతి లభిస్తుందో లేదో చూడాల్సి ఉంది.

# బాలల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా చర్యలు చేపట్టాలి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నిర్మూలనే ధ్యేయంగా జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ ఆధ్వర్యంలో బాల, కౌమార కార్మిక వ్యవస్థ చట్టం 1986, సవరణ చట్టం 2016 ప్రకారం జూన్ 1 నుంచి 30వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ, పునరావాస ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారము ఉదయం నెల్లూరునగరం లోనిస్టోనస్ పేట, నవాబ్ పేట, రేబలవారి వీధి సెంటర్లు నందు దేశవ్యాప్తంగా జూన్ 1 నుంచి చేపడుతున్న బాలల, కౌ మార దశ పిల్లల సంరక్షణ, పునరా వాస ప్రచార కార్యక్రమం జిల్లా స్థాయిలో టాస్కోఫ్ర్స్ కమిటీ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్‌లో నలుగురు పిల్లల్ని రెస్క్యూ చేయడం జరిగింది. వారికి వారి తల్లిదండ్రులు కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో లేబర్ డిపార్ట్మెంట్ నుండి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ హరిబాబు రామారావు, సురేష్, జిల్లా బాలల సంరక్షణాధికారి బి.సురేష్ ఐసిపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దర్గా, శ్మశానవాటికలో మౌలికవసతులు కల్పించాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీ సుల్తాన్‌షాహిద్ దర్గా, శ్మశానవాటికలో కనీస మౌలికవసతులు కల్పించాలని ఆవాజ్‌కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మౌలికవసతులు, ఇతరత్రా సమస్యల పరిష్కరించాలంటూ ఇటీవల ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో దర్గావద్ద ధర్నా నిర్వహించిన విషయం విధితమేకాగా ఇంకా ఎవరూ స్పందించలేదని వారు పేర్కొన్నారు. గత సంవత్సరం జూలైలో మూడురోజుల పాటు జెసిబితో పెకలించిన కంపచెట్లను ఇప్పటికీ తొలగించలేదన్నారు. వెంటనే ఆ చెట్లను తొలగించాలని, శ్మశానవాటికలో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్‌సౌకర్యం కల్పించాలని, అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లను తొలగించి నూతనంగా నిర్మించాలని, దర్గాపరిసరాలను శుభ్రపరచాలని, గత 12సంవత్సరాలుగా వక్ఫ్‌బోర్డు రూములుద్వారా వస్తున్న ఆదాయ వివరాలు తెలపాలని, దర్గాలో ముజావర్, స్వీపర్ల జీతాలు పెంచాలని, స్వీపర్లకు 8గంటలపనివిధానం అమలుచేయాలని ఆవాజ్‌కమిటీ మండల కార్యదర్శి పి.యస్దాని డిమాండ్ చేశారు. వెంటనే చర్యలు లేకుంటే ముస్లింలను చైతన్యపరిచి సుల్తాన్‌షాహిద్ దర్గా, శ్మశానవాటిక కమిటీని ఏర్పాటు చేసుకొని వక్ఫ్‌బోర్డుకు చెల్లించాల్సిన నగదను నిలిపివేస్తామని, ఆనగదుతోనే కమిటీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించుకుంటామని యస్ధాని పేర్కొన్నారు.

## ఖాజా నగర్ ఏరియాలో కాలువల శుభ్రం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచా యతీలోని ఖాజా నగర్ ఏరియాలో, కాలవలో మురికి నీరు, చెత్తా చెదారం పేరుకుపోవడం వల్ల నీరు దిగువకు వెళ్లకుండా అక్కడే ఆగిపో వడం వల్ల, దీనివల్ల స్థానికులు దుర్వాసన, అసౌకారానికి గురి అవుతున్నారు. స్థానిక ప్రజల వినతి మేరకు, స్థానిక టీడీపీ నాయకుడు, షేక్ సుభాని, నగర చైర్ పర్సన్ సుప్రజా, వైస్ చైర్ పర్సన్ పటాన్ నస్రిన్ కమిషనర్ల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యకు వెంటనే నగర పంచాయతీ సిబ్బందిని ఏర్పాటు చేసి కాలువలు శుభ్రం చేశారు. దీనిపై వెంటనే స్పందించిన నగర చైర్పర్సన్, వైస్ చైర్పర్సన్, కమిషనర్‌లకు, స్థానిక నాయకులకి స్థానికులు కృతజ్ఞతలు, తెలిపారు.

**దివ్యాంగులు, వృద్ధులకు, ఇంటి వద్దే..**

## రేషన్ పంపిణీ చేసిన తహసిల్దార్



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పాత పద్ధతిలోనే రేషన్ సరుకుల పంపిణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నేపథ్యంలో రేషన్ షాపుల వద్దకి వెళ్లి సరుకులు తీసుకోలేని దివ్యాంగులు,65 ఏళ్లు పైబడిన వృద్ధులుకు,వారి ఇళ్ల వద్దకు రేషన్ సరుకులు అందజేస్తున్నట్లు ఇంచార్జ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం ఏఎస్ పేట మండలంలోని అనుముసముద్రం గ్రామం, రేషన్ షాప్ పరిధిలో ఉన్న దివ్యాంగులు, వృద్ధులకు, ఇన్చార్జ్ తహసీల్దారు వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై డిటి అజీజుల్లా, కలిసి లబ్ధిదారులకు రేషన్ సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బియ్యం కార్డు లబ్ధిదారులు నెలలో మొదటి 15 రోజులలోపు ఉదయం, సాయంత్రం, సమయంలో ఎప్పుడైనా రేషన్ సరుకులు తీసుకోవచ్చు అన్నారు.అలాగే షాపుకు రాలేని దివ్యాంగులు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు,ఎక్కడున్నా తమకు సమాచారం అందిస్తే తాము గాని లేదా రేషన్ డీలర్లు గాని వారి ఇంటి వద్దకు రేషన్ సరుకులు అందిస్తామని తెలిపారు.వీరు వెంట రేషన్ షాప్ డీలర్ షేక్.జాస్మిన్ షేరాజ్ అలీ ఉన్నారు.

# ఊపిరి తీస్తున్న వడదెబ్బ..

- అగ్నిగోళాన్ని తలపిస్తున్న వేసవి ఎండలు
- 38 నుంచి 40 డిగ్రీల రోజువారి ఉష్ణోగ్రతలు నమోదు
- భగ్గుమంటున్న సూర్యప్రతాపానికి జనం విలవిల
- ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే.. వడదెబ్బ నుంచి ఉపశమనం
- వైద్యనిపుణుల సూచనలు..



**నెల్లూరు (వేదాయపాళెం), మేజర్‌న్యూస్ :** ప్రస్తుత సీజన్ నేపథ్యంలో సూర్యకిరణాలు నిట్టనిలువుగా భూమి పై పడుతుండటంతో ఏర్పడే ఎక్కువ ఉష్ణోగ్రత తీవ్రత వల్ల శరీరాన్ని తాకే వేడిని నియంత్రించే విధానం విఫలమవుతుండటం, వేడివాతావరణంలో సరైన ద్రవ పదార్థాలను తీసుకోకుండా తీవ్ర వ్యాయామం లాంటి చురుకైన పనులు చేయడం వల్ల కలిగే ఎక్కువ ఉష్ణోగ్రతలు కళ్లు, ముక్కు, చెవుల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఒక్కసారిగా పడుతున్న ఉష్ణోగ్రతను శరీరం తట్టుకోలేని స్థితిలో వడదెబ్బ (ఎండబెట్ట) సంభవిస్తుంది. వడదెబ్బ వల్ల మెదడు, అంతర్గత అవయవాలు దెబ్బతినడంతో శరీరం అదుపుతప్పి అలసట, తలనొప్పి, వాంతులు, మూర్ఛ వంటి అవలక్షణాలు బయటపడుతాయి. ఒకానొక దశలో తలతిరగడంతో స్పృహ కోల్పోయే ప్రమాదం ఉన్నందున, ముఖ్యంగా చిన్నపిల్లలు, గర్భవతులు, వయోవృద్ధులు, రోగులు సైతం ప్రాణాంతకమైన ఎండదెబ్బ పట్ల ముందస్తు జాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. అజ్ఞానం, అవివేకం, అవగాహన లోపం, మితిమీరుతున్న ధనాశ వల్ల చేపడుతున్న అసాంఘిక కార్యకలాపాలు వెరచి జిల్లాల్లో హరించుకుపోతున్న వృక్షసంపద, భారీగా ఇసుక, మైనింగ్ తవ్వకాలతో భూమి సారవంతాన్ని కోల్పోవడంతోపాటు పర్యావరణ సమతుల్యత బలహీనపడుతుండటం వంటి కారణాల వల్ల రోజురోజుకూ వడగాలులు (వేడిగాలుల తీవ్రత) పెరుగుతుండటంతో ఉదయం 9 గంటల నుంచే సాధ్యమైనంత వరకు ప్రజలు ఇళ్లకే పరిమి తమవుతుండటం, జనసంచారం లేకపోతుండటంతో రోడ్లు, అంతర్గత వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఈ ఏడాది ఋతుపవనాలు వేగంగా మారుతున్నప్పటికీ అగ్నిగోళాన్ని తలపిస్తున్న వేసవి ఎండలు తీవ్రతరమవుతుండటంతో దినసరి సగటు ఉష్ణోగ్రతలు కూడా 38 నుంచి 40 డిగ్రీల పైచిలుకు నమోదవుతుండటంతో ప్రాణాంతక వడదెబ్బ ప్రమాదాలు కమ్ముకొస్తున్నాయి. వడదెబ్బ వల్ల రోడ్డు పక్కల, పొలాల్లోనూ, సమీప ప్రాంతాల్లోనూ ఎవరైనా పడిపోయినా, ఒకవేళ మనకే ఎండబెట్ట తగిలినట్లు భావించినా క్షణం ఆలస్యం చేయకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ప్రథమచికిత్సలో భాగంగా చల్లటి ప్రదేశంలోనో, చెట్టునీడలోనో ఉంచాలి, వెంటనే అంబులెన్స్కు కాల్చేసి అది వచ్చేలోపు బాధితుడి శరీరంపై ఉండే దళసరి వస్త్రాలు తీసివేసి.. శరీరానికి గాలి



తగిలేలా చూడాలి. శరీరంలోని వేడిని తగ్గించేందుకు చల్లటి నీటిలో గుడ్డను తడిపి తుడవాలి. వడదెబ్బ తగిలిన సమయంలో బాధితుడి శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల ఫారన్హీట్ వరకు ఉన్నట్లయితే.. దానిని ప్రథమ చికిత్స ద్వారా 101 నుంచి 102 డిగ్రీల ఫారన్హీట్ వరకు తగ్గించే ప్రయత్నం చేయాలని, శరీర భాగాల్లో చర్మానికి దగ్గరగా ఉండే రక్తనాళాలు చల్లబడితే ఉష్ణోగ్రత క్రమేణ తగ్గేఅవకాశం ఉన్నందున బాధిడిని షెవర్ కింద గానీ, చల్లటి నీటితొట్టెలో ముంచి స్నానం చేయించవచ్చని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. సంపూర్ణ ఆరోగ్యవంతులు, యువత తీవ్ర వ్యాయామం వల్లవడదెబ్బ బారినపడిన సందర్భాల్లో హీట్ స్ట్రోక్ గురైనట్లు చెబుతుంటారని, ఇలాంటి పరిస్థితుల్లో ఐస్బత్ చేయించడం శ్రేయస్కరమని, ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, దీర్ఘకాలింగా అనారోగ్యంతో బాధపడుతున్న వారు, వ్యాయామం చేయనివారు, మద్యం సేవించే వారు ఎండదెబ్బకు గురైతే సాధ్యమైనంద వరకు సాధారణ నీటితోనే శరీర ఉష్ణోగ్రతను తగ్గించే ప్రయత్నం చేయాలేగానీ.. ఎట్టిపరిస్థితుల్లోనూ ఐస్ లేదా మంచుగడ్డలను ఉపయోగించరాదని వైద్యులు చెబుతున్నారు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పురిటిబిడ్డలు, నాలుగేళ్లలోపు వయస్సుకలిగిన పిల్లల నుంచి 65 ఏళ్లు దాటిన వయోవృద్ధుల వరకు వేడిగాలులు (వడగాల్పులు) అత్యంత ప్రమాదకరం. ఒక విధంగా చెప్పాలంటే గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాల సంబంధిత వ్యాధిగ్రస్తులు, ఊబకాయం, తక్కువ బరువు, అధిక రక్తపోటు, మధేమేహం, మానసిక ఆరోగ్యం, మద్యపానం అలవాటు ఉన్నవారికి కూడా వేసవి ఉష్ణోగ్రతలు ప్రాణగండంగా మారుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ప్రాణాంతక – వడదెబ్బ నుంచి రక్షణ పొందేందుకు చెవుల్లోకి వేడిగాలి చొరబడకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా టవలు లేదా రుమాలు చుట్టుకోవాలి. కళ్లు పొడిబారకుండా ఉండేందుకు సన్ గ్లాసెస్ పెట్టుకోవాలి, తలకు నేరుగా ఎండతగల కుండా టోపీ, శరీరంపై సాధ్యమైనంత వరకు తెల్లని వస్త్రాలు మాత్రమే ధరించాలి. నలుపురంగు, బిగువైన దుస్తులు ధరించడం శ్రేయస్కరంకాదు. వ్యాయామం చేసేందుకు రెండుగంటల ముందు 24 ఔన్సుల ద్రవాన్ని తీసుకోవాలని, వ్యాయామం చేసేముందుకు మరో 8 ఔన్సుల ద్రవాన్ని గానీ సాఫ్ట్ డ్రింక్ గానీ తాగాలని వైద్యనిపుణులు సిఫారస్సు చేస్తున్నారు. అదేవిధంగా వ్యాయామం చేసే సమయంలో దాహంలేకపోయినా ప్రతి 20 నిమిషాలకు ఒకసారి 8 ఔన్సుల నీటిని తీసుకోవాలి. వేసవిలో కాసింత ఉప్పుతో కూడిన పానీయం తీసుకోవడం మంచిదే. రక్తపోటు సమస్యలతో బాధపడుతున్న ఉన్నవారు మాత్రం డాక్టర్ సలహాతీసుకోవాలి. వడదెబ్బ నుంచి కోలుకున్న వారి శరీరం కాస్త అలసటగా ఉంటుంది కాబట్టి కొద్దిరోజులపాటు పెద్ద పనులు చేయకుండా విశ్రాంతి తీసుకోవాలి.

# నేర నియంత్రణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో, యువతతో అవగాహన కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భగస్వామ్యులు అయ్యేలా కార్యచరణ రూపకల్పన చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు మరియు బాల బాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామాలలో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేశారు. అదేవిధంగా ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా మెగా ఉంచి, చెడు నడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిపై పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలపాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

## ఆనందంగా.. ఆహ్లాదంగా.. ఎంఈఓ దిలీప్




**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** వేసవి విజ్ఞాన శిబిరంలో పిల్లలు ఆనందంగా ఆహ్లాదంగా పాల్గొనడం సంతోషంగా ఉందని మండల విద్యాశాఖాధికారి ఎం.దిలీప్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 40రోజులపాటు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించడం, ఆటలు, పాటల పోటీలు ఏర్పాటు చేయడం, విద్యార్థులకు రకరకాల కృత్యాలతో లీనమవడం పట్ల గ్రంథాలయ అధికారిణి కే.మంజులతను అభినందించారు. ఈ శిబిరంలో విద్యార్థులు కథలు, కథనాలు, సృజనాత్మక కార్యక్రమాలు నేర్చుకొని వారి సామర్థ్యాలను మెరుగుపరుచుకున్నారని పేర్కొన్నారు.

అదేవిధంగా పిల్లల్లో ఏకాగ్రత, నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రతిరోజు యోగ, ధ్యానం ఏర్పాటు చేశారని తెలిపారు. పిల్లలు చరవాణికి బానిస కాకుండా గ్రంథాలయంలో ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమంతో సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి ప్రతిరోజు వినూత్న కార్యక్రమాలకు రూపకల్పన చేసిన గండికోట సుధీర్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చింతంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, డి.వేణు, డ్రాయింగ్ మాస్టర్ డి.శేషయ్య, పద్మశాలి కార్పొరేషన్ సభ్యులు తాళ్ల నరసింహ స్వామి, విద్యార్థులు, పాలకులు పాల్గొన్నారు.

# గిరిజన కాలనీలో ఉచిత షుగర్ పరీక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని ఎల్ఆర్‌పల్లి గిరిజనకాలనీలో మంగళవారం స్థానిక అపోలోక్లినికల్‌ల్యాబ్ నిర్వాహకులు షేక్ సంధాని దాదాపు 50మందికి షుగర్‌వ్యాధి నిర్ధారణ రక్తపరిక్షలను ఉచితంగా చేశారు. ఆత్మకూరులో బీడీ కార్మికులు, జర్నలిస్టులు, అసంఘటితరంగ కార్మికులకు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వహిస్తున్న సంధాని పేదలైన కాలనీవాసులకు ఉచితంగా రక్తపరిక్షలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవర్గాలకు తనవంతుగా సేవలందించాలన్న లక్ష్యంగా తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వహిస్తున్నానని, తరచూ బీడీకార్మికులున్న ప్రాంతంలో, పేదలున్న ప్రాంతంలో తాను అక్కడికే వెళ్ళి వారికి ఉచితంగా రక్తపరిక్షలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. రాయితీతోనే రక్తగ్రూపు నిర్ధారణ పరిక్షలు కూడా చేస్తున్నానని సంధాని పేర్కొన్నారు. బీడీ కార్మికులు, ఇతర కార్మికులు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంధాని కోరారు. తాను తమ అపోలో క్లినికల్‌ల్యాబ్‌లో నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.

# వీవర్స్ కాలనీలో సమస్యల హోరు.. పట్టించుకోరు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో పట్టణంనుండి నెల్లూరుపాళెం మార్గంలో ఉన్న వీవర్స్‌కాలనీ అనాదిగా సమస్యలతో సతమ తమవుతున్నా పాలకులెవ్వరూ పట్టించు కోవడం లేదని వారంతా వాపో తున్నారు. ఈకాలనీలో ఆక్రమణదారులు, రోడ్డువెంబడి వ్యాపారులు మాత్రం అధునాతన భవంతులు నిర్మించుకోగా చేనేత కార్మికులు మాత్రం గతంలో ప్రభుత్వం ఇచ్చిన చిన్నపాటి ఇళ్ళలో ఉంటుండగా ఆ ఇళ్ళు శిథిలావస్థకు చేరుకున్నాయని, మరమ్మత్తులు చేయించాలని వారు దశాబ్దాల తరబడి మొరపెట్టుకుంటున్నా పట్టించుకుంటున్న నాధుడే లేరు. పాతికేళ్ళ క్రితం అక్కడ చేనేత కార్మికులకు ప్రభుత్వం చిన్నపాటి గృహాలను మంజూరు చేయగా వారు నిర్మించుకున్నారు. ఆ చిన్న ఇళ్ళలో తీవ్రంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితిని గమనించిన అప్పటి ఆత్మకూరు శాసనసభ్యులు డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి రాష్ట్ర ఆర్థికసంస్థ చైర్మెన్‌గా ఉంటూ ఆ సంస్థ ద్వారా చేనేతకార్మికులు మగ్గాల ఏర్పాటుకు ఆర్థికసాయమందించారు. ఈ కాలనీలో రోడ్లు మట్టిరోడ్లకే పరిమితం కాగా డ్రేనేజి కాలువలు లేవు., అసలే లోతట్టు తేలికనేలలో ఈ కాలనీ ఏర్పాటైనందున చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు బురదమయమై కాలుపెట్టలేని పరిస్థితి ఏర్పడుతుంటుంది. ఇళ్ళలోకి కూడా నీరు చేరుతుంది. సైడుకాలువలు లేనందున ఆనీరు పొంగి రోడ్లపైనే పారుతుంటాయి. 50కుటుంబాల వారు ఉన్న ఈ కాలనీలో కనీస మౌళిక వసతులు లేక కొందరు తిరిగి ఇతరప్రాంతాలకు నివాసాలు మార్చుకు న్నారు. తమ కాలనీనుండి రోడ్డువెంబడి ఒక కిలోమీటరుదూరంలోని ఆత్మకూరు పట్టణానికి విద్యాభ్యాసం కోసం తమ పిల్లలు వెళ్ళడం అత్యంత ఇబ్బందిగా ఉంటుందని, ఒక పాఠశాల ఏర్పాటు చేయాలని 15సంవత్స రాలుగా వారు కోరుతూనే ఉన్నా ఫలితం లేకపోయింది. గతంలో ఒక ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు చేయగా వారికి సౌకర్యంగా ఉండగా నూతన విద్యావిధానం అంటూ ఆ పాఠశాలను తీసివేశారు. గతంలో ఈ



కాలనీ ఒక విచిత్ర పరిస్థితి ఎదుర్కొంటుండేది. కాలనీవాసుల ఓట్లు మాత్రం ఆత్మకూరు గ్రామ పంచాయతీలో ఉండేవి. కాలనీ మాత్రం నెల్లూరుపాళెం పంచాయతీలో ఉండేది. దీంతో వారి సమస్యలు నెల్లూరుపాళెంవారు పరిష్క రించాలంటే ఓట్లువేసి ఆత్మకూరు పాలకులను ఎన్నుకున్నందున వారే పరిష్క రించాలని నెల్లూరుపాళెం పంచాయతీవారు అంటుండేవారు. అదేమాట ఆత్మకూరు పంచాయతీవారు కూడా చెబుతుండేవారు. 2012లో ఆత్మకూరు మున్సిపాలిటీగా ఏర్పడగా నెల్లూరుపాళెం పంచాయతీ కూడా ఈ మున్సిపల్ పరిధిలో చేరడంతో వీవర్స్‌కాలనీ కూడా మున్సిపాలిటీలో చేరింది. కానీ వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. గతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండగా కొంతమేరకు పరిష్కారమైంది. రోడ్లు, డ్రైనేజి, పాఠశాల, గృహాలకు మరమ్మత్తులు, చేనేతకు సంబంధించి మరమగ్గాలను సమకూర్చడం సమస్యలు గురించి ఇప్పటికైనా పాలకులు, అధికారులు పట్టించుకోవాలని, పరిష్కార చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# నేమ్ బోర్డు లేని స్ట్రీట్‌లు..

## అవస్థలు పడుతున్న ప్రజలు



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరంలోని పలు ప్రాంతాల్లో నేమ్ బోర్డులు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లోని స్ట్రీట్‌లలో అధికారులు నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు పడే అవస్థలు వర్ణాతితం. నగరపాలక సంస్థ పరిధిలో 54 డివిజన్ లుఉన్నాయి. వాటిలో చాలా స్ట్రీట్ లలో కొన్ని ప్రాంతాల్లో స్ట్రీట్లకు పేర్లు అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఆయా ప్రాంతాలకు సంబం ధించి నేమ్ బోర్డులు లేకపోవడంతో వారు అవ స్థలు పడుతున్నారు. ముఖ్యంగా నగరపాలక సంస్థ పరిధిలోని మురికివాడల్లో కనీసం ఆయా వీధులకు సంబంధించి పేర్లు ఉండే బోర్డులు ఏర్పాటు చేయకపోవడం విశేషం. కొన్ని డివిజన్లో వీధులకు సంబంధించి పేర్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా ప్రజలు ఏదైనా వస్తు వును ఆన్లైన్లో ఆర్డర్ ఇచ్చిన ఆర్డర్‌కు సంబంధించి తెచ్చే వ్యక్తి ఆ వీధులకు సంబంధించి నేమ్ బోర్డు లు లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బంది పడు తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ప్రతి డివిజన్ సంబంధించి ఆ డివిజన్లోని ప్రతి ప్రాంతానికి నేమ్ బోర్డులు ఏర్పాటు చేయ వలసినప్పటికీ చాలాచోట్ల అధికారులు వీధులకు సంబంధించి ఆ వీధి పేరు తెలిపే సూచిక బోర్డు లు ఏర్పాటు చేయకపోవడం విశేషం. నగరం లోని 33, 34 డివిజన్‌లలో వెంగళరావు నగర్ ప్రాంతంలోని ఏ బ్లాక్ బి బ్లాకు ఉన్నాయి. ప్రగతి నగర్ ప్రాంతంలో ఏ బ్లాక్ బి బ్లాకు ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు సంబంధించి వారి బంధువులు, ఇతర ఏదైనా వాహనాలు మీరి అడ్రస్ కనుక్కోవాలంటే పడే అవస్థలు వర్ణాతీతం. ఈ ప్రాంతంలో జనాభా ఎక్కువ ఉన్నప్పటికీ ఇక్కడ ఆ వీధులకు సంబంధించిన వాటి పేర్లు తెలిపే బోర్డులు అధికారులు ఏర్పాటు చేయకపోవడం విశేషం. నగరంలో ఇలాంటి ప్రాంతాలు చాలా ఉన్నాయి. వాటిలో కొన్ని చోట్ల మాత్రమే అధికారులు వీధుల పేర్లు ఏర్పాటు చేసినప్పటికీ చాలాచోట్ల డివిజన్లోని పలు ప్రాంతాల్లో వీధుల పేర్లు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయలేదు. ఇకనైనా అధికారులు నగరపాలక సంస్థ ప్రాంతంలోని 54 డివిజన్లో పూర్తిస్థాయిలో వీధుల పేర్లు తెలిపే బోర్డులు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో విశ్వసాయి విజయకేతనం

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** క్రమశిక్షణ, సీనియర్ అధ్యాపకులచే విద్యాబోధన పర్యవేక్షణ వల్ల జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో విశ్వసాయి విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారని ఆ సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ తెలియజేశారు. సోమవారం విడుదలైన ఫలితాల సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ.. సిహెచ్ సాయి రూపేష్ 2289 ర్యాంక్, జి.కైలాష్‌రెడ్డి 3391 ర్యాంక్, యు.కుష్వంత్ కుమార్ 1070వ ర్యాంకులు జాతీయస్థాయిలో సాధించారని, విద్యార్థుల నిరంతర కృషి, అధ్యాపకుల పర్యవేక్షణ ఈ విజయాల కారణమని తెలియజేశారు. ఇంతటి విజయాలు సాధించిన విద్యార్థులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వైస్ చైర్మన్ కృష్ణ మోహన్ మాట్లాడుతూ తాము రూపొందించిన అవలంబిస్తున్న స్ట్రెస్ ఫ్రీ ఎడ్యుకేషన్, ఫైవ్ స్టెప్ ప్రోగ్రాం ద్వారా ఎంపీసీలో కూడా మంచి ఫలితాలు సాదిస్తున్నామని, ఎంపీసీ లోనే కాకుండా బైపిసి లో కూడా విశేష


G KAILASH REDDY


U KUSHWANTH KUMAR


CH SAI ROOPESH

కృషి చేస్తున్నామటానికి ఈ ఫలితాలే నిరూపణని, జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ విజయ పరంపర భవిష్యత్తులో అన్ని పోటీ పరీక్షలలో కూడా సాగుతుందని, దానికి తగిన ప్రోత్సాహం అధ్యాపకుల నుంచి తల్లిదండ్రుల నుంచి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వసాయి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు వెంకయ్య నాయుడుకి ఆహ్వానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మెట్ట ప్రాంత ఆరాధ్య దైవం శ్రీ నర్రవాడ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మో త్సవాలు ఈనెల 15వ తేదీ నుండి 19వ తేదీ వరకు అంగరంగ వైభ వంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడుని ఆయన నివాసమైన హైదరాబాదులోని జూబ్లీహిల్స్‌లో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, నర్రవాడ మాజీ సర్పంచ్ మల్లంపాటి గురవయ్య నాయుడు, ముప్పవరపు వెంకయ్య నాయుడుకి శ్రీ వెంగమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలకు కుటుంబ సమేతంగా తరలిరావాలని ఆహ్వానం అందించారు. ముందుగా పుష్పగుచ్చం అందజేసి వెంకయ్య నాయుడుకి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం రెండు గంటలపాటు సుదీర్ఘంగా దేశ, రాష్ట్రాల రాజకీ యాలు, ఉదయగిరి అభివృద్ధిపై ఎమ్మెల్యేకి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఉదయగిరి అభివృద్ధికి ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తానని, ఎప్పుడు ఎలాంటి అవసరం ఉన్న నాకు తెలియజేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు తెలియజేశారు. ఉదయగిరి ప్రాంతం పాతతరం నాయకుల పేర్లతో సహా తెలియజేసి వారందరిని అడిగినట్లు తెలియజేశారు. అందరినీ కలుపుకొని పోతూ ఉదయగిరిని అభివృద్ధి చేయాలని వెంకయ్య నాయుడు ఆకాంక్షించారు.

## యోగాంధ్రాలో.. చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో ఇందుకూరుపేట మండలం మైపాడు బీచ్ వద్ద నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాలెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి పాల్గొన్నారు. యోగాంధ్ర పేరిట ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సామూహిక యోగాసన కార్యక్రమంలో ఆమె యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎరటపల్లి శివకుమార్ రెడ్డి, కౌన్సిలర్లు పుట్టా లక్ష్మీకాంతమ్మ, బెలూం మల్లారెడ్డి, టీడీపీ అర్బన్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్త శ్రీనివాస్ రావు, జొన్నవాడ ఆలయ మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యం నాయుడు, నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలి : మేకపాటి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వెన్ను పోటు దినాన్ని విజయవంతం చేయాలనీ ఉదయగిరి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. జూన్ 4వ తేది బుధవారం ఉదయం 10 గంటలకు నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలో నిర్వహించే వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయ ఆదేశాల మేరకు ఉదయగిరిలో వెన్నుపోటు దినం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయగిరిలో జరుగుతుంది మండల కన్వీనర్ గానుగ పెంట ఓబులరెడ్డి ఓప్రకటనలో పేర్కొన్నారు. కావున నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, సోషల్ మీడియా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, వెన్నుపోటుకు గురైన ఓటర్లు, వేలాదిగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొని కూటమి ప్రభుత్వ దగా కోరుతనానికి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రజలకు పిలిలుపునిచ్చారు.